Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ - కామారెడ్డి

గురువారం, 20 జూన్ 2024

పేజీలు : 03

## సూర్య కథనానికి స్పందన

♦ పిచ్చి మొక్కల తీగలను తొలగించిన విద్యుత్ అధికారులు






**సదాశివనగర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్**

ట్రాన్స్కో .. జర దేకో అనే సూర్య కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని ఉత్తనూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కల తీగలు అల్లుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, నిర్లక్ష్యంగా అధికారులు పట్టించుకోవడం లేదని బుధవారం సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైంది. వెంటనే సూర్య కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. బుధవారం విద్యుత్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ అల్లుకొని ఉన్న పిచ్చి మొక్కల తీగలను తొలగించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యను పరిష్కరించిన **'సూర్య దినపత్రిక విలేకరి'**ని గ్రామస్తులు అభినందించారు.



## తల్లిని నమ్మించి మోసం చేసిన కొడుకు.

### ఆస్తిని సమానంగా పంచాలని తల్లి ఆవేదన

**కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 19:**

కామారెడ్డి పట్టణంలోని నలుగురు కొడుకులకు సంబంధించిన ఆస్తిని 3వ కొడుకు శ్రీనివాస్ తల్లిని నమ్మించి మోసం చేశాడని తల్లి గుండ్లపల్లి రుక్మి బాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లి రుక్మి బాయి, మిగత ఇద్దరు కుమారులు కామారెడ్డి తహశీల్దార్ జనర్దన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 24 వార్డు ఇంద్రనగర్ కాలనీ గల హౌస్ నెంబర్ 1-13-121/1 లో 185 గజల స్థలం రుక్మి బాయి పేరు మీద ఉంది. ఆ ప్లాట్ ను 3వ కొడుకు శ్రీనివాస్ తన పేరు పైన తెలియకుండా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న కొడుకు రజనీకాంత్ అమ్మ పేరు పైనున్న ఉన్న భూమిని నువ్వొక్కడివే ఎలా చేసుకుంటావని కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు పెడితే, చిన్న కొడుకుకు 50 గజాల స్థలం ఇవ్వడం జరిగిందని, పెద్ద కొడుకు బాలకృష్ణ, 2వ కొడుకు రాజేందర్ కు కూడా వారి పేరుపై చేసి ఇవ్వాలని కోరారు. ఇట్టి విషయాన్ని కుల సమక్షంలో చర్చిస్తే బేదరింపులకి గురి చేస్తున్నారని తెలిపారు. తమ ఇద్దరి కొడుకులను న్యాయం చేయాలని అదికారులని కోరడం జరిగింది.



## వర్షపు చినుకు జాడేది ?

### - యజ్ఞాలు చేసిన కనుకరించని వరణుడు



**బిక్కనూర్ జూన్ 19 సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న మండలంలో ఇప్పటివరకు వర్షం కురువకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భూమి సారవంతం కోసం రైతులు జానుము, ఇతర విత్తనాలను వేసి దుక్కులు దున్ని పంటల కోసం సిద్ధంగా ఉన్న రైతులకు వర్షాలు కురువకపోవడంతో కంటిమీద కునుకు లేకుండా పోయింది. వర్షాల కోసం గత నెల వారం రోజులపాటు దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన బ్రాహ్మణులు హెూమాలు యజ్ఞాలు నిర్వహించిన వరుణ దేవుడు కరుణించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురవక పోవడంతో బోరు బావుల మీద ఆధారపడి రైతులు కూడా పంటలు వేసేందుకు జంకుతున్నారు. వర్షాలు కురువకపోతే భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు వట్టిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజు మండలంలో మేఘాలు కమ్ముకున్న వర్షాలు కురుస్తాయని ఎంతో ఆశగా చూస్తున్న రైతులకు ప్రతిరోజు నిరాశే ఎదురవుతుంది. ఈ నెలాఖరు వరకు వర్షాలు కురవకుంటే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారనుంది.

## బస్సులు ఆపని ఆర్టీసీ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలి.




**లింగంపేట్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్**

ఉచిత బస్సు అయినప్పటి నుండి ఆర్టీసీ డ్రైవర్లు అత్యుత్సాహం ప్రవర్తిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వాల అయంలో ఎక్కడ చేతులు లేపితే అక్కడ బస్సు ఆపేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బస్సు డ్రైవర్లు స్టేజ్ దగ్గర కాని నడుచుకుంటూ వెళుతుండగా చేతులెత్తి బస్సును ఆపితే ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని అన్నారు. బుధవారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన విద్యార్థులు డిగ్రీ సెకండ్ సేమ్ పరీక్షలు రాసి ఇంటికి వెళ్లడానికి అమృత కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ముందర నడుచుకుంటూ వెళు_న్న విద్యార్థులకు సాయంత్రం వేళలో పోల్కంపేట్ వైపు వెళుతున్న కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును విద్యార్థులు చేతులెత్తి ఆపిన ఆపక పోవడంతో విద్యార్థులు నిరుత్సాహపడి తల్లిదండ్రులకు ఫోన్ చేయగా తల్లిదండ్రులు వచ్చి విద్యార్థులను ద్విచక్ర వాహనం పై ఎక్కించుకుని వెళ్లారు. లింగంపేట్ మండల కేంద్రంలో కామారెడ్డి రూట్లో వెళ్లే బస్సులను ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, మండల అధికారులు చేతులెత్తి బస్సును ఆపితే ఆర్టీసీ బస్సు డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని 20 రోజుల క్రితం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారులను నిలదీసారు. ఇప్పటికైనా ఆర్టీసీ డ్రైవర్లు విద్యార్థుల భవిష్యత్తును, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడ చేతులెత్తితే అక్కడ బస్సులు ఆపాలని వారు ఉన్నతాధికారులను కోరారు. బస్సులు ఆపని ఆర్టీసీ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## కామారెడ్డి నూతన కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి అర్బన్,**
**సూర్య మేజర్ న్యూస్, జూన్ 19:**

కామారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నియమితులైన సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్పర్సన్ ఊర్దొండ వనిత రవి, పుష్ప గుచ్చం ఇచ్చి అభినందలు తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న అభివృద్ధి, ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని, దీనికి కలెక్టర్ చర్య చూపి సహకరించాలని త్రాగునీటి సమస్య, డ్రైనేజ్ సమస్య రోడ్ల నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలోని కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర పరిస్థితుల్లో ఉన్న యువతికి సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

- రక్తదానానికి ముందుకు రండి.
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్, జూన్ 19

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన గడ్డం అర్చన (18) అత్యవసరంగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వెంటనే స్పందించిన పయ్యావుల పుల్లయ్య రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు రావాలని, రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గల ప్రభుత్వ రక్తనిది కేంద్రంలో రక్త నిలువలు లేకపోవడంతో పేషెంట్లు తీవ్రమైన ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని,



రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి తెలియజేయాలన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత పుల్లయ్య కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

బీర్కూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధువారం బైరాపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 58 మంది కి పరీక్షలు నిర్వహించగా 18 మందికి దృష్టి లోపం ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణుడు సతీష్, పల్లె దవాఖాన ఎంఎల్ యచ్ పీ ప్రీతి, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు ఝాన్సీ, కావ్య ఉన్నారు.



## పిల్లలకు ఆల్బెండోజ్ మాత్రలు వేయించండి.

### ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు.

లింగంపేట్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండోజ్ మాత్రలు వేయించు కోవాలని లింగంపేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు హిమబిందు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఒక సంవత్సరం నుంచి19 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఈ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాల,వసతి గృహాల పిల్లలు తప్పకుండా ఆల్బెండోస్ మాత్రలు వేసుకొని రక్తహీనతను తరిమికొట్టాలని పేర్కొన్నారు.ఒక్కటి నుండి రెండు సంవత్సరాల వరకు ఆఫ్ టాబ్లెట్,రెండు సంవత్సరాల పైబడిన వారికి ఒక టాబ్లెట్ వేసుకోవాలన్నారు. అందుబాటు లేని విద్యార్థులకు ఈనెల 27 న ఆల్బెండోజ్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మాత్రలను తమ తమ గ్రామాల్లో ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు వేస్తారని అన్నారు.



## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ...

రుద్రూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థినీలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్ మాట్లాడుతూ.. విద్యార్థినీలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పిటీసి నారోజీ గంగారం, ఎంపిడివో సురేష్ బాబు, మండల విద్యా శాఖ అధికారిణి శాంత కుమారి, పాఠశాల ప్రత్యేకాధికారిణి శ్యామల, ఉపాధ్యాయురాలు కృష్ణ వేణి, సంతోష, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## బిచ్కుంద లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 19

జుక్కల్ శాసన సభ్యుడు లక్ష్మి కాంతారావు ఆదేశాల అనుసారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థిని విద్యార్థులకు తినడానికి స్టీలు పళ్లాలను పంపిణీ చేశారు



అనంతరం స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకుపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు అశోక్,సర్పంచ్ జీవన్, అజయ్ పటేల్, దశరథ్, రమేష్, లింగురాం, వెంకటేష్, అజ్జు ,అబ్బు, రిజ్వాన్, శివ,యువరాజ్, ముతాహెర్, జుబైర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సేవలు దేశానికి ఎంతో అవసరం

బిక్కనూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సేవలు దేశానికి ఎంతో అవసరమని, కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం రాహుల్ గాంధీ 53వ పుట్టినరోజును పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

### ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ సాయిబాబా .

ఎల్లారెడ్డి, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలను ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రం లో బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ ని కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రధానిగా అయ్యే అన్ని అర్హతలు రాహుల్ గాంధీ కి ఉన్నాయని అన్నారు. యువతకు ఆదర్శమని, నిరడంబరమైనా జీవితాన్ని గడుపుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. ఎంతోమంది యువ నాయకులకు ఆయన స్ఫూర్తి అని అన్నారు. వారి కుటుంబం దేశం కోసం త్యాగం చేసిందని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పీటీసీ ఉషాగౌడ్, ప్రశాంత్ గౌడ్, సామెల్, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, గోపి కృష్ణ, గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.



## మాచారెడ్డి మండల సర్వసభ్య సమావేశం

మాచారెడ్డి, జూన్19, సూర్య మేజర్ న్యూస్

మాచారెడ్డి మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి గోపి బాబు తెలిపారు ఎంపీపీ నర్సింగరావు అధ్యక్షతన మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం ప్రారంభం అవుతుందని మండలానికి చెందిన ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

# ఇందిరమ్మ గృహాల అధికారులకు జైలు శిక్ష

## ఎస్పై చైతన్యకుమార్ రెడ్డి

లింగంపేట్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కోర్టులో బుధవారం మెజిస్ట్రేట్ శ్రీమతి హారిక జడ్జిమెంట్ ఇవ్వడంతో ఇందిరమ్మ గృహల్లో అవకతవకలకు పాల్పడిన హౌసింగ్ అధికారులకు జైలు శిక్ష విధించినట్లు లింగంపేట ఎస్పై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో 2009 సంవత్సరంలో ఇందిరమ్మ గృహాల అవకతవకలకు పాల్పడినట్లు లింగంపేట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని ఇట్టి కేసులో విచారణ జరిపి ఎల్లారెడ్డి కోర్టులో చార్జి షీట్ వేయడంతో 19-6-2024 కేసు నందు హౌసింగ్,ఏఈలు సంపత్ కుమార్,బికలాల్,వజ్రమ్మ,వివి రాజమణి లకు మూడు సంవత్సరాలు జైలు శిక్షను ఎల్లారెడ్డి మెజిస్ట్రేట్ హారిక తీర్పు ఇచ్చారు.పదివేల రూపాయల జరిమానా విధించారు.10 వేల రూపాయలను కట్టలేని యెడల ఆరు నెలల శిక్ష పొడిగించ బడుతుంది అన్నారు.ఈ కేసును ఎల్లారెడ్డి కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరయ్య వాదించారని పేర్కొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

కోటగిరి, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి ఒకరినోకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వహీద్ హుస్సేన్, ఏఎంసి మాజీ డైరెక్టర్ నజీర్, గ్రామ అధ్యక్షుడు యం.ఆనంద్, అఫ్జల్ వాజిద్, జలాల్, అయ్యుబ్ ఫీరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

ఎడపల్లి, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంలో బుధువారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కేకు, పండ్లు, బిస్కెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరండ్ల నవీన్, బోధన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు షేక్ పరాన్, మండల కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల కిసాన్ కేత్ అధ్యక్షులు ఎక్కులూరి శివరామ ప్రసాద్, కాంగ్రెస్ సినీయర్ నాయకులు యాసాడ రాజ్ కుమార్, బండారు హబీబ్, షోయబ్, అస్లాం, ఆర్.స్వామి గౌడ్ ఎడపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

రుద్రూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పార్వతి ప్రవీణ్, కర్క అశోక్, చిక్కడపల్లి రవి, నిస్సార్, కుర్మాజి సాయిలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం పై అవగహన.

## జోనల్ కార్యదర్శి లెగ్గల రాజు.

ఎల్లారెడ్డి, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005 నీ తెలుసుకోవాలని చట్టాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి అన్నారు. చట్టాల గురించి అవగాహన ఉన్నప్పుడే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ మౌనిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి లెగ్గల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్, ప్రతినిధులు మక్సుద్ ఆలి, శివకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బిచ్కుంద లోని పలు కాలనీలను సందర్శించిన డీఎల్పీఓ

## • పరిసరాల శుభ్రత పై ఆరా

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 19

బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక 14వ వార్డు లో గల మైనారిటీ కాలనీలను డీఎల్పిఓ నాగరాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై తనిఖీ చేసి మురుగునీరు ఎక్కడ నిలవకుండా శుభ్రం చేసి ఎప్పటికప్పుడు ఆయా వార్డుల్లో పరిశుభ్రత పాటించేలా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగు కాలువల పరిశుభ్రత తో పాటు ఆయా వార్డుల్లోని ప్రజలను చైతన్య పరిచేలా తమ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో అపరిశుభ్ర వాతావరణం మూలంగా సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి పారిశుద్ధ్య సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు ఈ తనిఖీ కార్యక్రమంలో డిఎల్పిఓ నాగరాజు తో పాటు ఎంపీఓ షేక్ మహబూబ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది 14వ వార్డు కాలనీ ప్రజలు ఉన్నారు.



# యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 19

10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి), ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ ఏడాది యోగా డే ఇతివృత్తం అయిన 'నా కోసం, సమాజం కోసం యోగా' అనే అంశం పై బుధువారం కామారెడ్డి జిల్లా కేంద్రం ఫ్రోబెల్స్ హైస్కూల్ లో వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు యోగా భవన్ లో జూన్ 21వ తేదీ ఉదయం 6.00 గంటలకు నిర్వహించే 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేస్తామని సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు. ప్రపంచంలో ప్రజలు అందరూ ఆరోగ్యంగా, శాంతి, సామరస్యంతో మెలగాలనే లక్ష్యంతో 2014లో ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రతి సంవత్సరం జూన్ 21న యోగ దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదించగా అన్ని సభ్య దేశాలు మద్దతు తెలిపాయి. నాటి నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వైభవంగా జరుపుకుంటున్నాయిన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ సమితి నిర్వాహకులు రామ్ రెడ్డి, సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రసిద్, ఫ్రోబెల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అర్జున్, సీబీసీ ఎంటిఎస్ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

